## అమెరికాలో ఘనంగా భారత 73వ స్వాతంత్ర్య వేడుకలు..




**డల్లాస్:** అమెరికాలోని టెక్సాస్‌లో భారత 73వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. డల్లాస్‌లోని మహాత్మా గాంధీ మెమోరియల్ ప్లాజాలో భారత పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఇర్వింగ్ సిటీ మేయర్ ప్రొఫెసర్ టెమ్ ఆస్కార్ వార్డ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంజీఎమ్ఎన్‌టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.ప్రసాద్ తోటకూర భారత పతాకాన్ని ఎగరేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'భారత తొలి స్వాంత్ర్య సమర యోధుడు మంగల్ పాండే నుంచి మహాత్మా గాంధీ వరకు కొన్ని వేల మంది చేసిన త్యాగాల ఫలితమే భారత స్వాతంత్ర్యం. ఈ సందర్భంగా వారందరికీ మనం నివాళులర్పించాలి. ఈ 73 ఏళ్లలో భారత్ ఎంతో అభివృద్ధి చెందింది. ఇటీవలి కాలంలో ఈ అభివృద్ధి సరికొత్త పుంతలు తొక్కుతోంది' అన్నారు. కార్యక్రమానికి హాజరైన వేలాది మంది ప్రవాస భారతీయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ

కార్యక్రమంలో ఎంజీఎమ్ఎన్‌టీ కో–చైర్మన్ జాన్ మహమ్మద్, సెక్రటరీ రావు కాల్వల, ఫ్రిస్కో ఐఎస్‌డీ బోర్డ్ ఆఫ్ ట్రస్టీ గోపాల్ పోనంగి, మనీష్ సేథి, వత్స రామనాథన్, రాజ్ మీనన్, టై బ్లెడోస్ తదితరులు పాల్గొన్నారు.